

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 13 జూన్ 2025






## హనుమంత వాహనంపై శ్రీరామావతారం అలంకరణలో ప్రసన్న వేంకటేశ్వరుడు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 8గంటలకు ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు హనుమంత వాహనంపై రామావతారం అలంకారంలో ప్రసన్న వేంకటేశ్వర స్వామి భక్తులను అనుగ్రహించారు. ఉదయం 8గంటలకు హనుమంత వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు

మిగతా 8లో

## పుంగనూరు పురపాలక కార్యాలయంలో అవినీతి రాజ్యం




**ప్రతి ఫైలుకు ఓ రేటు.. ఉన్నతాధికారి రూటే సపరేటు..**

**అన్ని విభాగాల కలెక్షన్లు తనకే అంటూ హుకుం..**

**అధికార పక్షానికి అయిన అందిస్తేనే పనులు..**

**అస్తవ్యస్తంగా మారిన పుంగనూరు మున్సిపాలిటీ పనితీరు**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** పుంగనూరు పురపాలక సంఘ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. పురపాలక సంఘ కార్యాలయంలో ఏ పనులు కావాలన్నా ఆ కార్యాలయంలో సెక్షన్ల బట్టి రేట్లు నేను ఫిక్స్ చేసి వారు అడిగింది ఇస్తేనే ఎలాంటి పనులులైన క్షణాల్లో చేసి పెడుతున్నారనే ఆరోపణలు పుష్కలంగా ఉన్నాయి. అలాగే ఈ కార్యాలయంలో

మిగతా 8లో

## తహసీల్దార్ కార్యాలయమా.. మజాకా..



**ఇక్కడ ప్రతి పనికి ఓ రేటు**

**పాసుబుక్ అయినా.. ఇంటి పట్టా అయినా అడిగింది ఇవ్వాల్సిందే..**

**ప్రజాపతుల కార్యాలయంగా మారిన ప్రభుత్వ కార్యాలయం**

**నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నతాధికారులు**

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో కొంతమంది అవినీతి సిబ్బంది కారణంగా అవినీతికి హద్దు అదుపులేకుండా పోతోంది. ఈ కార్యాలయంలో చిన్న పని కావాలన్నా పెద్ద మొత్తంలో ఆమ్యామ్యాలను అందించకుంటే పనులు కావడంలేదని నిత్యం మండల పరిధిలోని కార్యాలయానికి వచ్చే ప్రజలు వాపోతున్నారు. దీంతో తహసీల్దార్ కార్యాలయానికి రావాలంటేనే ఎవరికి వారు తమకు అండగా ఏదో ఒక ప్రజా నాయకుడిని తీసుకు రావాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ కార్యాలయం ప్రభుత్వ కార్యాలయాన్ని ఆయన ఇక్కడ పాలనంత కొంతమంది ప్రజాపాలకుల కనుసైగల్లోనే జరుగుతూ ఉందని ఆరోపణలు గుప్పు మంటున్నాయి. కార్యాలయంలో ఓ ఉన్నతస్థాయి అధికారి కూడా ఈ ఈ ప్రజా ప్రతినిధుల కనుసైగల్లో ఉండడంతో ఇక్కడ వారు ఆడిందే

మిగతా 2లో

## రేషన్ బియ్యం అక్రమ రవాణాపై సీఐ ఉక్కు పాదం

**అక్రమంగా తరలిస్తున్న 50 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత**

సూర్య ఎఫెక్ట్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపారు నాయుడుపేట అర్బన్ సీఐ బాబి. నేటి దినపత్రికి సూర్య వరుస కథనాలతో ఇటీవల నాయుడుపేట పట్టణంలో రేషన్ అక్రమార్కులపై పెద్దయెత్తున దాడులు నిర్వహిస్తున్నారు. అక్రమార్కుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తిస్తున్నారు. ముఖ్యంగా ప్రజా పంపిణీ బియ్యంను గుట్టుగా సరిహద్దులు దాటించే ఘరానా వ్యక్తులను వదిలి పెట్టడం లేదు. వారిపై నిఘా పెట్టి ఉక్కు పాదం మోపుతున్నారు అర్బన్‌సీఐ బాబి. తన దైన శైలిలో తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేశారు. గుట్టుగా తరలిస్తున్న ప్రజా పంపిణీ బియ్యం తరలిపోకుండా పట్టుకున్నారు. తాజాగా గురువారం నాయుడుపేట పట్టణంలోని పాత శివాలయం వీధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

మిగతా 2లో



సూర్య

నాయుడుపేటలో రెక్కలు విప్పుతున్న రేషన్ బియ్యం దందా..!?

మాఫియా



## కూటమి ఏడాది పాలన విజయవంతం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన ఓటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయవంతమైందని తెలుగుదేశం పార్టీ నేతలు తెలిపారు. గురువారం రేణిగుంట రోడ్డులోని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయంలో కూటమి ప్రభుత్వ ఏడాదిపాలన విజయోత్సవ సంబరాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు.



గత వైసిపి అవినీతి పాలనకు, అరాచక ప్రభుత్వానికి స్వస్తి పలుకుతూ అస్తవ్యస్తమైన వ్యవస్థలను గాలిలో పెడుతూ సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో తొలి సంవత్సరం విజయవంతంగా పూర్తి అయిందని నేతలు తెలిపారు. సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధాని మోడీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పార్టీ నేతలు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అక్కడున్న పార్టీ నేతలు కార్యకర్తలు పంచిపెట్టుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ విజయోత్సవ సంబరాలలో డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, ఊకా విజయ్ కుమార్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి నైనా ర్ మహేష్ యాదవ్, టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, టిడిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి, జె బి శ్రీనివాస్, ఊట్ల సురేంద్ర నాయుడు, యశ్వంత్ రెడ్డి, చెంబకూరు రాజయ్య, పార్టీ రాష్ట్ర జిల్లా నేతలు పాల్గొన్నారు.

## కేంద్రలో రాష్ట్రంలో ప్రజా వంచనపాలన సాగుతోంది

**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజావంచన పాలనలు కొనసాగు తున్నయని పిసిసి ప్రధాన కార్యదర్శి ఈద సుధాకర్ రెడ్డి ఆరోపించారు.



తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టి బాబు గురువారం నగర నూతన కమిటీని ప్రకటించారు. విలేకరుల సమావేశంలో ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డదారిలో అధికారంలోకి రావడానికి ప్రయత్ని స్తోందని ఆరోపించారు. ప్రధానంగా దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈవీఎంలను అడ్డుపెట్టుకొని బిజెపి ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా అధికారంలోకి వస్తోందని ఆయన విమర్శించారు. తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా పార్థసారధి రెడ్డి, గొడుగు చింతల గోపి, నాగరాజు యాదవ్, పివి రమేష్, ప్రధాన కార్యదర్శులుగా తలారి గోపీచంద్, కె చంగల్ రాయులు, పలమందల శివకుమార్ మహేష్ బాబు, కృష్ణ మూర్తి, కార్యదర్శులుగా జి. మోహన్, పి జగపతిబాబు, జయకుమార్, సైమన్ చక్రి, శివ శక్తి, టి మణికంఠ, వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కే దవన్ కళ్యాణ్, మందల సాయి, కార్యవర్గ సభ్యులుగా కే వినోద్ కుమార్, ఎం వాసు, రాజగోపాల్, ఎస్సీ విభాగం చైర్మన్గా వై నవీన్ కుమార్, ఎస్టీ విభాగం చైర్మన్‌గా ధనంజయ కుమార్, అసంఘటిత రంగ వర్కర్లు ఉద్యోగుల కాంగ్రెస్ కమిటీ చైర్మన్గా దాసరి చిరంజీవి, మైనారిటీ విభాగం చైర్మనా సలీముల్లాలను నియమించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ బీసీ సెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి సింధుజ, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రతినిధి సిద్దయ్య, డి సి సి ప్రధాన కార్యదర్శి కళందర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తూరు శివశంకర్, తిరుపతి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ముస్లింలు పాల్గొన్నారు.

## మిట్ట గంగమ్మను దర్శించుకున్న భక్తులు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలోని మిట్టగంగమ్మ ఆలయంలో జాతర సందర్భంగా గురువారం అమ్మవారికి పంచామృతాభిషేకం గావించి, అమ్మవారికి పూజ లు నిర్వహించారు. శ్రీమిట్ట గంగమ్మ జాతర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శిం చుకున్నారు. ఆలయమునకు వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, అర్చకులు సుబ్బు స్వామి, భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. సాయంత్రం బండ వేషం వేసి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉగ్రాణంసుబ్రహ్మణ్యం రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు కాపు వీధి సునీల్ భక్తులు పాల్గొన్నారు.



## లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థులు కష్టపడి చదవాలి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థులు కష్టపడి చదవాలనివిద్యా కమిటీచైర్మన్ నెలవల చంద్రశేఖర్ పేర్కొన్నారు.గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్' పేరిట నాయుడుపేట పట్టణ పరిధిలోని ఎల్ఏ సాగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సుమారు 638 మంది విద్యార్థినీ విద్యార్థులకు విద్యాభ్యాసానికి అవసరమైన పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లతో కూడిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్' పేరిటనాయుడుపేట మండల విద్యాశాఖ అధికారి మునిరత్నం ఆదేశాల మేరకు ఆ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నెలవల. చంద్రశేఖర్, చేతుల మీదుగా హెడ్మాస్టర్ కె. మీనా కుమారి సారథ్యంలో పంపిణీ చేశారు. విద్యా కమిటీచైర్మన్ నెలవల చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థినులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యం కోసం ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు ఏ లక్ష్యం పెట్టుకుని చదువుతు న్నారో ఆ లక్ష్యం కోసం నిత్యం చదువుకోవాలన్నారు. ఇప్పటి నుంచి అనుకున్న లక్ష్యం కోసం ముందుకు సాగితే అది సాధించడం కష్టం ఏమీ కాదన్నారు. కష్టపడి ఇష్టంగా చదివి తల్లిదండ్రులకు గురువులకు మంచిపేరు తీసు కురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సుబ్రహ్మణ్యం, వెంకటకృష్ణయ్య, విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చౌడేపల్లి తహసీల్దార్ కార్యాలయమా మజాకా

(మొదటిపేజీ తరువాయి)

ఆట పాడిందే పాటగా మారింది. పంచాయతీలకు సంబంధించి సచివాలయ వ్యవస్థ ఉన్న అక్కడ పనితీరు వల్ల తమ పనులు త్వరగా చేసుకోవచ్చు అన్న తపనతో తాసిల్దార్ కార్యాలయం ఆశ్రయించే ప్రజలకు ఇక్కడ అంతకన్నా మోసంగా ఉండడంతో చివరకు ప్రతి సోమవారం జిల్లా కేంద్రమైన చిత్తూరులో జిల్లా కలెక్టర్ నిర్వహించే పిజిఆర్ఎస్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాసుబుక్కుకు రేటు, పట్టాకు ఓ రేటు, కుల ధ్రువీకరణ పత్రాలు నివాస ద్రవ పత్రాలు వివాహ సర్టిఫికెట్లు తదితర వాటికి అన్నిటికి కూడా ఒక్కొక్క రేటు చొప్పున ధరలు నిర్ణయించి మరి వాటి కోసం వచ్చే ప్రజల నుండి దర్జాగా దోచుకుంటున్నారని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ కార్యాలయంలో చిన్న స్థాయి చిరు ఉద్యోగం నుండి పై స్థాయి సిబ్బంది వరకు కొంతమంది ప్రతినిత్యం అనధికార సొమ్ము జేబులో వేసుకుని వెళ్లందే నిద్ర పట్టడం లేదని కూడా చెబుతున్నారు. ఇక మండల పరిధిలో కొందరు సర్వేయర్లు, మరికొందరు వీఆర్వోలు, ఒకరో ఇద్దరో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కూడా తమ తమ స్థాయికి తగ్గట్టుగా దర్జాగా దోచుకుంటున్నార నారోపణలు ప్రజల నుండి గుప్పుమంటున్నాయి. ఈ కార్యాలయంలో నిజాయితీగా పనిచేసే వారికి చోటు ఉండదని కూడా కొంతమంది అవినీతి సిబ్బంది బహిరంగంగా వార్నింగ్‌లూ కూడా ఇస్తున్నారు అని కూడా తెలియ వచ్చింది. ఈ కార్యక్రమంలో ఇలాంటివి కోకోలుగా సంవత్సరాలుగా జరుగుతూనే ఉన్నాయన్న విమర్శలు ఉన్న ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారు కూడా వీరి అడుగుల్లోనే నడవవలసిన పరిస్థితి ఈ కార్యాలయంలో చోటుచేసుకుంది. ఈ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి సంబంధించి మరికొన్ని నిజాలు మరో సంచికలో పాఠకుల ముందుకు తీసుకురానున్నాము.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాపై
## సీఐ ఉక్కు పాదం

(మొదటిపేజీ తరువాయి)

పేద ప్రజలకు సరఫరా చేస్తున్న పిడిఎస్ రైస్‌ను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారంతో మెరుపు దాడులు చేసి 50 బస్తాలు రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు.దోస్త్ వాహనమును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీఐ బాబి మాట్లాడుతూ అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలించిన అక్రమార్కులను వదిలి పెట్టే ప్రసక్తే లేదని తీవ్రంగా హెచ్చరించారు. రేషన్‌బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



సూర్య
11 Jun 2025 - Page 2

నాయుడుపేటలో రెక్కలు విప్పుతున్న రేషన్ బియ్యం దందా..!?

(మొదటిపేజీ తరువాయి)

## విమాన ప్రమాదంపై మేరుగ దిగ్భ్రాంతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** గుజరాత్ ఘోర విమాన ప్రమాదంపై ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం గుజరాత్ అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం చాలా దురదృష్టకరమన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘానినగర్‌లోని బిజె మెడికల్ కాలేజీ వసతి గృహ భవనాలపై విమానం కూలడంతో విమానంలోని ప్రయాణికుల తో పాటు 20 మంది మెడికోలు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబాలకు అండగా ఉండాలని, అదే విధంగా క్షతగాత్రులకి వెంటనే సరైన వైద్యసదుపాయం అందించా లని కోరారు. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆ బాధిత కుటుంబాలకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.



## జిల్లా ఆర్‌టిఓ ఆఫీస్ అధికారులతో ఫోరం ఫర్ ఆర్టీఐ ప్రతినిధులు సమావేశం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఫోరం ఫర్ ఆర్టీఐ జాతీయ శాఖ జాతీయ ప్రెసిడెంట్ పి.చంద్ర మోహన్ సూచనల మేరకు, ఇటీవల తిరుపతిలో ఎఫ్ఆర్‌టిఐ జాతీయ సంయుక్త కార్యదర్శి కె.అజయ్ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జాతీయ శాఖ సభ్యులు ఐన ఎన్.రేవతి, తిరుపతి జిల్లా ఎఫ్ఆర్‌టిఐ టీమ్‌తో కలసి, తిరుపతి జిల్లా రీజినల్ ఆర్‌టిఓ ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఆర్‌టిఓ ఆఫీస్ ప్రధాన బ్రేక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు, ఆర్‌టిఓ ఆఫీస్ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో టూ వీలర్స్, ఫోర్ వీలర్ వాహన దారుల ఎల్ఎల్ఆర్, ప్రధాన లైసెన్స్‌లు అందరివీ కూడా, వారి స్లాట్స్ బుకింగ్ టైమ్‌లో పారదర్శకంగా జరిగేలా చూడాలని, ఆర్‌టిఓ ఆఫీస్‌లో వాహన దారుల డ్రైవింగ్ చెక్ చేసే ఏరియాలో, డ్రైవింగ్ మెళుకువలు,రోడ్స్ మ్యాపింగ్ సిగ్నల్స్ కు సంబంధించిన సూచికలు, ట్రాఫిక్ నిబంధనలతో కూడిన బోర్డులు, విరివిగా పెట్టి డ్రైవింగ్ లైసెన్స్ అప్లై చేసే వారికి,ప్రజలు అందరి సౌకర్యార్థం కూడా అవగాహన కల్పించాలి అని ఆఫీసర్స్‌ను కోరారు.అలాగే అన్ని వెహికల్స్ లైసెన్స్ లు, ఇచ్చేటపుడు, ముఖ్యంగా టూరిస్ట్ వాహనాలు, దూరప్రాంత వెహికల్స్,పెద్ద లోడ్ తో ఉండే లారీలు, టిప్పర్‌లు, గాట్ రోడ్ వెహికల్స్, నిత్యము సిటీలో విద్యార్థులు,చిన్న పిల్లలు తో ప్రయాణించే స్కూల్స్, కాలేజీల బస్సులు, వ్యాన్లు, మొదలైనవి అన్ని వాహనాలు కండిషన్ కరెక్ట్ గా ఉంటేనే సర్టిపై చేసి,క్రమ పద్ధతిలో చెక్ చేసి ఆర్ టిఓ సంబంధిత శాఖ బ్రేక్ ఇన్స్పెక్టర్లు వాహనాలును ఆన్ రోడ్ మీదకు పంపాలని, వెహికల్స్ లో ఇంజన్ ప్రాబ్లెమ్,ఇతరత్ర సమస్యలు ఉంటే మెకానిక్ సర్వీస్ సెంటర్ కు రిఫర్ చేసి వాహన కండిషన్ బాగున్న తర్వాత ధ్రువీకరించి రోడ్ వినియోగంలోకి వచ్చేలా జాగ్రత్తలు తీసుకుని,ఆర్‌టివో ఆఫీసు నుంచి ప్రజలకు పారదర్శకతతో మంచి సేవలు అందించి, ఆక్సిడెంట్స్, ప్రాణా పాయాలును తగ్గించే విధంగా, చూడాలని ఆర్‌టీఓ ఆఫీసర్స్‌ను సెక్రటరీ అజయ్ ప్రసన్న కుమార్, ఎఫ్ఆర్‌టిఐ ప్రతినిధులు కోరారు. ఎఫ్ ఆర్ టి ఐ రిజిస్టర్డ్ శాఖ గురించి,గవర్నమెంట్ తో అనుసంధానంగా ప్రజల పక్షాన స్వచ్ఛందంగా చేపడుతున్న అవేర్నెస్ మీటింగ్స్, కార్యక్రమాల నిర్వహణ గురించి అధికారులకు వివరించటం జరిగింది.లీగల్ చట్టాలతో కూడిన ఎఫ్ఆర్‌టిఐ కొత్త 2025 క్యాలెండర్స్‌ను ఆర్‌టీఓ ఆఫీస్ అధికారులకు అందించటం జరిగింది. ఆర్ టి ఓ ఆఫీస్ లో అధికారులుకు, ఎఫ్ఆర్‌టిఐ ప్రతినిధులకు వీటి మీద అవేర్నెస్ కార్యక్రమం జరిగింది. ఆర్‌టిఐ యాక్ట్ ద్వారా ప్రజలు అడిగిన సమాచారాన్ని డిపార్ట్మెంట్‌లోని అధికారుల నుంచి సకాలంలో అందేలా చూడాలని అజయ్ ప్రసన్న కుమార్ కోరగా,త్వరిత గతిన వాహన దారులకు,ప్రజలకు సమాచారం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌టిఐ తిరుపతి జిల్లా స్పోక్స్ పర్సన్ డాక్టర్ కరాటే చంద్ర శేఖర్, జనరల్ సెక్రటరీ వెంకట్,మహిళా అధ్యక్షులు సూర్య కుమారీ,ఎంప్లాయీస్ ప్రెసిడెంట్ గుణ శేఖర్,లీగల్ వింగ్ ప్రెసిడెంట్ మహా లక్ష్మీ,వివిధ శాఖల నాయకత్వాలు నాగరాజు రాయల్, సుజాత ,వేణు గోపాల్, రూపేష్, దాము, ప్రవీణ్, శివ,రాజేష్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు: తహసిల్దార్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవని తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. చిత్తూరు మండలంలోని ఇర్తువరం రెవెన్యూ సర్వే నంబర్ 250లో కాలువ పోరంబోకు సంబంధించిన ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను గురువారం తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తొలగించారు. కాలవను ఆక్రమించుకొని ప్రహరీగోడ నిర్మించారన్న మేరీ ఫిర్యాదు మేరకు స్పందించిన తహసిల్దార్ సర్వే నిర్వహించి హరినాథ్ భూషణ్ అనే అతను తన పట్టా ల్యాండ్‌తో పాటు కాలువ పోరంబోకు సంబంధించి ప్రభుత్వ భూమిని కూడా ఆక్రమించుకున్నాడని నిర్ధారించారు. జె.సి.బి సహాయంతో నిర్మాణాన్ని తొలగించారు. తహసిల్దార్ వెంట ఎ.ఎస్.ఓ సుందర్ రాజ్, సర్వేయర్ కుశింద్ర ఉన్నారు.



## విమాన ప్రమాదంపై నేదురుమల్లి సంతాపం



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం బాధాకరమని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబీకుల దుఃఖాన్ని ఊహించడం కష్టమని. అందరికీ తట్టుకునే బలాన్ని, ధైర్యం ఇవ్వాలని ఆ భగవంతుడి ని ప్రార్థిస్తున్నట్లు నేదురుమల్లి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అక్షరాభ్యాసం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని కిలారిపల్ల అంగన్వాడి కేంద్రం కేంద్రంలో గురువారం సుమారు పదిమంది విద్యార్థుల చేత అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఈఓఆర్‌డి కృష్ణ ప్రభు, అంగన్వాడి సూపర్వైజర్ తోయా జాక్షి పాల్గొన్నారు. కృష్ణప్రభు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనేక మౌలిక వసతులు కల్పించి జరిగింది. విద్యార్థులు అంగనవాడి కేంద్రాల ద్వారానే విద్యను ప్రారంభించి గొప్ప గొప్ప స్థాయికి వెళ్లాలని ప్రభుత్వాకాంక్షని ఆయన తెలిపారు. ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాల ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారము, విద్యాసామాగ్రిని అందించడం జరుగుతుంద న్నారు. ఆటపాటల ద్వారా అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలను మంచి భవిష్యత్తు క్రమశిక్షణ నేర్పిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను అధికారులు, ఉపాధ్యా యులు, విద్యార్థులను ఆశీర్వదించారు. బిజెపి నాయకుడు సోమనాథ్‌గౌడ్ విద్యార్థులకు విద్యాసామగ్రి ని అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ తోయాజాక్షి, ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయురాలు తులసి, శ్రీదేవి, అంగనవాడి ఉపాధ్యాయురాలు రాణి, విద్యార్థులే కార్యక్రమంలో పాల్గొన్నారు.



## విమానం ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** నేడు గుజరాత్ రాష్ట్రం, అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నందు ఎయిర్ ఇండోయా 1171 డ్రీమ్ లైనర్ విమానం బయలు దేరిన కొద్దిసేపటికే క్రాష్ అవ్వడం విమాన ప్రమాదం జరిగిన ఈ సంఘటన చాలా బాధాకరమన్నారు. విమానంలో దాదాపు 230 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్న నేపథ్యంలో ఈ సంఘటన జరడం అందులో భారతీయులు 169 మంది ఉన్నారని తెలిసిన ఈ విషాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఈ ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని కూడా ఉన్నారని మాటల్లో చెప్పలేని ఈ ఘటన మనస్సును కలచివేసిందని మృతి చెందిన వారికి తమ ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని వ్యక్తం చేసిన గుడిపాల ఎంపిటిసి గోళ్ళ హరిప్రసాద్ చౌదరి.



## రైతులకు 80 శాతం సబ్సిడీతో డ్రోన్ పంపిణీ

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడం -1 రైతు సేవా కేంద్రంలో గురువారం లోకసాయి డ్రోన్ సిహెచ్ గ్రూపునకు 80% రాయితీపై డ్రోన్‌ను గ్రావు సభ్యులకు అంద చేయడం జరిగింది. డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. మారుతున్న సాంకేతికత దృష్ట్యా వ్యవసాయపరికరాలలో డ్రోన్ వినియోగం ద్వారా సమయం, ఖర్చులు చాలావరకు తగ్గించుకోవచ్చునని మండల వ్యవసారి కారిణి దీప వివరించారు. ఈ కార్యక్రమంలో వాకాడు మండల టిడిపి నాయకులు దువ్వూరు మధు సూదన రెడ్డి,కే నందగోపాల్‌రెడ్డి, సన్నా రెడ్డి విజయశేఖర రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, దువ్వూరు భార్గవరామ్, శివరామిరెడ్డి, రామ లింగారెడ్డి, గ్రూప్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# అంబరాన్ని అంటిన కూటమి నాయకుల సంబరాలు

**కిక్కిరిసిన గూడూరు పట్టణం... పార్టీలో నూతనుత్తేజం**

**కార్యకర్తలను కాపాడుకుంటాం : ఎమ్మెల్యే**



**గూడూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తయన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సంబరం గూడూరు పట్టణాన్ని పసుపు మయం చేసింది. గురువారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యేకి అడుగడుగునా పార్టీ నాయకులు, కార్యకర్తలు నీరాజనం పలికారు. గూడూరు ఆర్టీసి బస్టాండ్ వద్ద పట్టణ సెంట్రల్ లైటింగ్‌కు శంఖుస్థాపన నిర్వహించగా ప్రభుత్వ ఆసుప్రతి వద్ద దాదాపు 5 కోట్ల రూపాయలతో పట్టణంలోని వార్డుల్లో సిమెంట్ రహదారుల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. పాత బస్టాండ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్‌ఏ సునీల్‌కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా పట్టణంలో ర్యాలీకి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. గూడూరులోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులతో కలసి ర్యాలీ నిర్వహించి టవర్‌క్లాక్ సెంటర్ వరకు నిర్వహించారు. ముందుగా ఆర్టీసీ కూడలి వద్ద నున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలను వివరించారు. ముఖ్యంగా ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. పట్ఠణ ప్రజలకు రెండు పూటల నీళ్లు ఇచ్చేందుకు త్వరలోనే శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమం ఇంతటి విజయవంతం చేసిన ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. ఈ విజయోత్సవ ర్యాలీలో టిడిపి నాయకులు తానంకి నానాజీ, శీలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్‌రహీం, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, బీజేపీ నియోజకవర్గం ఇంచార్జి పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి, చిల్లకూరు దశరధ రామిరెడ్డి, దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి, పాదార్తి కోటేశ్వరరెడ్డి, విజయ్‌శేఖర్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, గణపర్తి కిషోర్ నాయుడు, మద్దాలి సర్వోత్తమ రెడ్డి, దువ్వూరు మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్లు రాజు మరియు నాయుకులు షేక్ జలిల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి, లీలావతి, మట్టం శ్రావణి, బిందు రెడ్డి, భారతి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# సుపరిపాలనను పరిచయం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది

**మాజీ ఎమ్మెల్సీ టిడిపి అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు**



**శాంతిపురం, మేజర్ న్యూస్:** దేశంలోనే సుపరిపాలనను పరిచయం చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మాజీ జిల్లా టిడిపి అధ్యక్షులు గౌని వారి శ్రీనివాసులు అన్నారు. గురువారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రభుత్వ విధానాలు, వ్యవహారాలను నిర్వహించటమే పరిపాలనఅని, ప్రజోపయోగకర విధానాలు రూపొందించి అమలుజరపటం పరిపాలనా సామర్థ్యానికి నిదర్శనమన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రబాబు నాయుడు పరిపాలనా సామర్థ్యం ఒక ప్రామాణికంగా నిలిచిందన్నారు. చంద్రబాబు నాయుడు అందుబాటులో వున్న వనరులను సమర్థంగా వాడుకుంటూ దేశంలోనే ఒక ఆదర్శపాలనకు శ్రీకారం చుట్టారన్నారు. సంస్కరణలకు మానవీయ కోణాన్ని జోడించి చంద్రబాబు పాలించిన తీరు మేధావులను సైతం అబ్బురపరచిందన్నారు. రాజకీయాలను ఎన్నికలవరకే పరిమితం చేసి, తర్వాత పాలనపై దృష్టి కేంద్రీకరించటం వల్లనే చంద్రబాబు ఎన్నో అద్భుతాలు సాధించగలిగారన్నారు. దేశానికి 'సుపరిపాలన' అనే భావనను తొలిసారిగా పరిచయం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని కొనియాడారు. మార్కెట్ ఇంటెలిజెన్స్, పౌరసేవల కంప్యుటరీకరణ, టెలీమెడిసిన్, టెలీ ఎడ్యుకేషన్ వంటి వాటిని సామాన్యులకు చేరువ చేసి వాటి ద్వారా మంచిఫలితాలు సాధించారన్నారు. చంద్రబాబు నాయుడు కాల్ సెంటర్‌ల ఏర్పాటు ద్వారా సమాచార వ్యవస్థను ఏవిధంగా వినియోగించుకోవచ్చో ఆచరణలో చూపించగలిగారన్నారు. పబ్లిక్ ప్రొక్యూర్మెంట్‌లో పారదర్శకత బిల్లు, పెర్ఫార్మెన్స్ అకౌంటబిలిటీ బిలు, ప్రొక్యూర్మెంట్, టెండరుసంస్కరణలు ముఖ్యమైనవన్నారు.

**కృత్రిమ మేధకు ప్రాధాన్యం...** నారా చంద్రబాబు నాయుడు కృత్రిమ మేధకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించుకొని మరింత ముందుకు వెళ్లేందుకు ప్రోత్సహిస్తున్నారు. సరికొత్త టెక్నాలజీలను ఉపయోగించుకునేందుకు చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముందుంటారు అన్నారు.

# ప్రతి హామీని నెరవేర్చే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందని దొరవారిసత్రం మండల పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం పాలనలోకి వచ్చి నేటికీ ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి కేక్ కోశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నిటిని, సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెలలో విద్యార్థులకు తల్లి దీవెన పథకంలో భాగంగా చదువుచున్న విద్యార్థులందరికీ 15 వేల రూపాయల వంతున వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతన్నలకు రైతు భరోసా పథకంలో ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు.ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత గ్యాస్ పంపిణీ చేసినట్లు చెప్పారు. పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్త నాయకులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.మండల పరిధిలోని ప్రతి గ్రామంలో అవసరమైన చోట సీసీరోడ్ల నిర్మాణం, చెరువుల అభివృద్ధి కూడా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సహకారంతో పూర్తి చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మనోహర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రత్నయ్య, మైనార్టీ నాయకులు షబ్బీర్, మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్, మాజీ సర్పంచ్ వై.కృష్ణమూర్తి, సింగనాలాత్తురు సర్పంచ్ మణి, యువ నాయకులు సంచి విజయ్ నాగేంద్ర నాయుడు, ఓలిపి వెంకటయ్య వై.అదిముని, బాబు నాయుడు. ప్రసాద్ నాయుడు, గోపాల్ రెడ్డి, కిషోర్ నాయుడు రాజేంద్ర నాయుడు, నాగయ్య నాయుడు పాల్గొన్నారు.



# బాలల హక్కులను హరిస్తే చర్యలు తప్పవు

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి భారతి**
**- చిత్తూరులో ఘనంగా ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** బాలల హక్కులను హరిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి భారతి స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఉదయం స్థానిక జిల్లా కోర్టులోని సమావేశ మందిరంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జేఆర్సీ రూరల్ ఎడ్యుకేషన్ అండ్ లిబర్టీ ( రియల్ ) సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి మాట్లాడుతూ అభం శుభం ఎరుగని ఎంతో మంది బాలలను నేడు



కార్మికులుగా మారుస్తూ వారిచే గొడ్డు చాకిరి చేయించుకుంటున్నారని తెలిపారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. బాలల కోసం భారతీయ శిక్షాస్మృతిలో ప్రత్యేక చట్టాలను రూపొందించారని, వాటిని ప్రతి ఒక్కరూ ఆచరించి తీరాల్సిందేనన్నారు. 18 సంవత్సరాల లోపు బాలలను నిర్బంధంగా పనుల్లో పెట్టుకొని వెట్టిచాకిరి చేయించుకుంటున్న వారిపై ప్రత్యేక దాడులు నిర్వహించాలని కార్మికశాఖకు, పలు ఎన్జీవో సంస్థలకు సూచించారు. ఆట, పాటలతో ఉల్లాసంగా గడపాల్సిన బాలలను పాఠశాలలకు పంపకుండా కార్మికులుగా మారిస్తే వారి మానసిక ఎదుగుదల కుంటుపడుతుందన్నారు. స్థానిక రియల్ సంస్థ నిర్వాహకులు ఎస్. రామారావు మాట్లాడుతూ... తమ సంస్థ ద్వారా ఇప్పటి వరకు వందలాది సంఖ్యలో బాల్యవివాహాలను అడ్డుకున్నామని వెల్లడించారు. అదే క్రమంలో పలువురు బాల కార్మికులకు సైతం విముక్తి కలిగించినట్లు పేర్కొన్నారు. బాల కార్మికుల వివరాలను తమ సంస్థకు తెలియజేస్తే తప్పకుండా వారికి విముక్తి కల్పిస్తామని స్పష్టం చేశారు. కాగా ఈ కార్యక్రమంలో జిల్లా కార్మికశాఖ అధికారి ఓంకార్, ఏఎల్ఓ రాజయ్య, దిశ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ నాగ సౌజన్య పలువురు న్యాయవాదులు, రియల్ సంస్థ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఏపిపిజిసెట్-2025 పరీక్షలకు 86శాతం హాజరు

**-25న ఫలితాలు విడుదల : పరీక్షల కన్వీనర్ పీసీ.వెంకటేశ్వర్లు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేనేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి పక్షాన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఏపిపిజిసెట్-2025 పరీక్షలు ఈనెల 9వ తేదీ నుండి ప్రారంభమై 12వ తేది వరకు నిర్విఘ్నంగా పూర్తయ్యాయని పరీక్షల కనీ ్వనర్ ఆచార్య పిసి. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పకడ్బందీగా,విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, రోజుకు మూడు సెషన్స్ లెక్కన మొత్తం 10 సెషన్స్ లో 31 సబ్జెక్టులకు ఎంట్రన్స్ పరీక్షలు జరిగాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా14 కేంద్రాల్లో (హైదరాబాద్ సహా) పరీక్షలు జరిగాయని, 25,688 మంది విద్యార్థులు పిజి ఎంట్రన్స్ కు దరఖాస్తు చేసుకున్నారని, 22 వేల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని, అంటే 86 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారన్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన వివిధ సబ్జెక్టుల "కీ" విడుదల చేస్తున్నామని, విద్యార్థులు "కీ" పరిశీలించి తమ అభ్యంతరాలను ఈనెల 16వ తేదీ లోపు సంబంధిత వెబిసైట్ లో తెలియజేయాలని, ఫైనల్ "కీ" సిద్ధం చేసి ఈనెల 25 తేదీ ఫలితాలు విడుదల చేస్తున్నామన్నారు. ఏపిపిజిసెట్-2025 కన్వీనర్‌గా తనకు బాధ్యతలు అప్పగించిన ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య మధుమూర్తి, కార్యదర్శి కృష్ణమూర్తికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పిజి సెట్ టీం సభ్యులుగా నిరంతరం కష్టపడిన కామేశ్,నాగభూషణం, సుకుమార్,సునీల్, వీరభద్ర, వీరనాచారి,కో కన్వీనర్ ఆచార్య సురేంద్ర బాబులను అభినందించారు.

# ఏపీ ఎండోమెంట్ కమిషనర్‌తో ఎమ్మెల్యే బొజ్జల భేటీ

**- పలు అభివృద్ధి పనులపై చర్చ**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్ కార్యాలయంలో కమిషనర్‌ని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులు. అన్నదాన కార్యక్రమం మరింత పటిష్టంగా విస్తరించాలని కోరారు. ప్రపంచంలో మొదటి శివాలయం అయిన గుడిమల్లం ఆలయాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు అనుసంధానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, చెంచయ్య నాయుడు పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రాజెక్టులు పూర్తి చేయండి : ఎమ్మెల్యే బొజ్జల**



శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జలవనరులు శాఖకు సంబంధించి పనులు. నియోజకవర్గంలో ప్రాజెక్టులు పూర్తి చేయాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జల వనరులు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాజీ రిజర్వాయర్ ను పూర్తి చేసి రైతులకు నీరు అందించాలని కోరారు. ఎస్ఎస్ కెనాల్‌ను పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ నిమ్మల రామానాయుడుని కలిసి వినతిపత్రం అందజేశారు.

# సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి : మాజీ ఎంపీ నెలవల

**- ఏడాది పాలనపై కూటమి నేతలు సంబరాలు**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైసీపీ విధ్వంసకపాలన అంతమై, టీడీపీ, జనసేన బీజేపీ సాధించిన విజయం ప్రజావిజయమని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కూటమి నేతలు సంబరాలు చేసుకున్నారు. నాయుడుపేటలోని టీడీపీ కార్యాలయం వద్ద ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి, జనసేన, బిజెపి నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అరాచక పాలనకు చరమగీతం పాడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి ఏడాది పూర్తయిందన్నారు. నియంత పోకడల నుంచి రాష్ట్రానికి విముక్తి, గాడి తప్పిన వ్యవస్థలను చక్కదిద్ది పట్టాలెక్కించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏడాది పాలనలో ప్రజా సంక్షేమమే పరమావధిగా అభివృద్ధే లక్ష్యంగా ముందడుగు వేశారన్నారు. నవ్యాంధ్ర నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రజారాజధాని అమరావతి నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబడుతున్నట్లు తెలిపారు. పరిశ్రమల స్థాపన ద్వారా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఏడాది కాలంలో సూపర్ సిక్స్‌లోని నాలుగు పథకాలను అమలు చేశారని, జులైలో తల్లికి వందనం, ఆగస్టు 15 నుంచి ఆర్‌టిసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విమాన ప్రమాదంపై ఎమ్మెల్యే బొజ్జల తీవ్ర దిగ్భ్రాంతి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ప్రముఖంగా స్పందిస్తూ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర ఘటనలో అనేక సామాన్య ప్రయాణికులు గాయపడి, కొందరు ప్రాణాలు కోల్పోయారు. బాధితులు కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతులు, అని ఆయన ఎక్స్ ట్విట్టర్ వేదికగా తెలిపారు. వెంటనే బాధితులకు తక్షణ వైద్య సాయంఉ అందించాలని ఆదేశించారు.



# ఎవ్వరూ ఊహించని విధంగా కుప్పం అభివృద్ధి

**- కుప్పంలో ఏడాది పాలన పై సంబరాలు**
**- అభివృద్ధిపై త్వరలో ముఖ్యమంత్రిచే శంకుస్థాపనలు : ఎమ్మెల్సీ శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైసీపీ విధ్వంసకపాలన అంతమై, టీడీపీ, జనసేన బీజేపీ సాధించిన విజయం ప్రజావిజయమని ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా, కుప్పం తెదేపా కార్యాలయంలో శ్రేణులు పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సంధర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా కుప్పంను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేయనున్నారని, ఇప్పటికే




అమరావతి రాజధానికి డిజైన్ చేసిన సింగపూర్ కంపెనీతో కుప్పం మున్సిపాలిటీకి డిజైన్ చేయడం జరిగిందని, ఎయిర్ పోర్టు పనులకు భూసేకరణ పూర్తి అయ్యింది అని, ఎన్టీఆర్ స్టేడియంకు టెండర్లు పూర్తి అయ్యిందని, ఎవ్వరూ ఊహించని విధంగా కుప్పం అభివృద్ధి చెందబోతుందని అన్నారు.నేతాజీ రోడ్డుతో సహా అన్ని రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులు, వివిధ కంపెనీలతో ఒప్పందాలు , అన్నిటికి సంబంధించి త్వరలో ముఖ్యమంత్రి గారిచే శంకుస్థాపన లు జరుగుతాయని, కుప్పం అభివృద్ధికి ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రజలు అందరూ సహకరించాలని ఆయన కోరారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ కుమార్ మాట్లాడుతూ నాయకులు అందరూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువచేయాలని, ప్రజా సమస్యలపై వేగంగా స్పందించాలని, సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలన్నారు. మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్ మాట్లాడుతూ కుప్పం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా చేయడానికి ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని,అన్ని పనులు అతి త్వరలో ప్రారంభం అవుతుందని తెలియజేసారు. ఈకార్యక్రమంలోడా సురేష్ బాబు, గోపినాథ్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్,కడా అడ్వైజరీ కమిటీ సభ్యులు సుగుణమ్మ,సతీష్, రామచంద్ర,క్లష్టర్ ఇన్చార్జిలు ఏవి రవి, సత్యేంద్ర,రవి, ప్రతాప్, కౌన్సిలర్లు దాము,సోము, మహిళా అధ్యక్షురాలు వసంతమ్మ, శారదమ్మ, సర్పంచ్ లు సంతోష్, క్రిష్ణయ్య, రవి, ధనశేఖర్, కార్పోరేషన్ డైరెక్టర్ రాజగోపాల్, యువత మణి, యూనిట్ ఇన్చార్జ్ లు, పంచాయతీ,వార్డు అధ్యక్షులు, అనుబంధ కమిటీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సదుపాయంగా ఉన్న పాఠశాలను మార్చొద్దు - విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు మున్సిపాలిటీ చెర్లోపల్లిలో ఉన్న ఎంపీయుపీ పాఠశాలను పక్క గ్రామాలకు మార్చొద్దు అంటూ పుత్తూరు మండల విద్యాశాఖ అధికారికి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. అనంతరం గురువారం పుత్తూరు పట్టణంలో ఉన్న స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం నందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 30 మంది పిల్లలు 1 నుండి 5 వ తరగతి వరకు చదువు తున్నారు. మా పాఠశాలను 1-5 వ తరగతి వరకు అప్గ్రేడ్ చేయడానికి ప్రభుత్వ ఉత్తర్వుల మేరా సరిపోయినంత విద్యార్థులు ఉన్నారు. పాఠశాలలో తరగతి గదులు, విద్యార్థులకు సరైనటువంటి మరుగుదొడ్లు, తాగునీటి వసతి, అన్ని వసతులత పాటు తగినంతమంది ఉపాధ్యాయులు కూడా ఉన్నారు. ఇలాంటి పాఠశాలను డి ప్రమోట్ చేస్తూ వేరే ప్రదేశంలో పిల్లలను స్కూలుకు పంపాలంటే భయందోళన కు గురవుతున్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యాశాఖ అధికారులకు ఇప్పటికే రెండు మూడుసార్లు తమ యొక్క గ్రామం తరపున తమ గ్రామంలో ఉన్న పాఠశాలను అక్కడే ఉంచాలంటూ అర్జీలు సమర్పించారు.అయితే స్థానిక ప్రైవేట్ విద్యాసంస్థలతో కుమ్మక్కై నిర్లక్ష్య ధోరణతో వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా మండల విద్యాశాఖ అధికారి,ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలను అప్ గ్రేట్ చేయగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆనంగి ఆనంద్,ముని రామయ్య, సుబ్బారామయ్య, ముని రత్నం, హరి, రమేష్, ముత్తలయ్య, వసంత, గాయత్రి, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారి ఆశీస్సులు ఏపీ ప్రభుత్వం, ప్రజలపై ఉండాలి : మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**తిరుమల, మేజర్ న్యూస్:** ఆగస్ట్ నెల నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు ఏపీ రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని



దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగ నాయకుల మండపంలో వేద పండితుల వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మంత్రి మీడియాతో మాట్లాడుతూ. స్వామివారిని దర్శిచుకోవటం చాలా సంతోషంగా ఉందని కూటమి ప్రభుత్వం ఏర్పడి.. చంద్రబాబు నాయుడు నాలుగవ సారి ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసి సంవత్సరం పూర్తయిందన్నారు. శ్రీవారి ఆశీస్సులు ఏపీ ప్రభుత్వం, ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రాబోయే నలుగు సంవత్సరాలలో సూపర్ సిక్స్ పదకాలన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తినా సందర్భంగా ఆడబిడ్డ నిధి 15000 రూపాయలు గురువారం లాంఛనంగా ప్రారంభించామన్నారు.

# నేడు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి జిల్లాకు రాక : కలెక్టర్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి కె. అచ్చెంనాయుడు ఒక రోజు జిల్లా పర్యటనలో భాగంగా జూన్ 13 న జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. మంత్రి పర్యటనలో భాగంగా జూన్ 13 న శుక్రవారం మ.12.45 గం. లకు చిత్తూరు చేరుకుంటారని, అనంతరం మ.2.30 గం.లకు గుడిపాల మండలం పల్లూరులోని ఫూడ్స్ అండ్ ఇన్స్ మామిడి పండ్ల గుజ్జు పరిశ్రమ చేరుకుంటారన్నారు. పర్యటనలో తరువాయి సా.3.30 గం. లకు మంగ సముద్రం మార్కెట్ యార్డ్ చేరుకుని మామిడి రైతులు, పండ్ల గుజ్జు పరిశ్రమ ప్రతినిధులతో ముఖాముఖీ నిర్వహించాన్నారని, అనంతరం సా.5.00 గం. లకు తిరుపతి తిరుగు ప్రయాణం అవుతారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

### తిరుమలలో అఖిలాండం వద్ద
# కొబ్బరికాయలు కొట్టిన టీడీపీ నాయకులు

**తిరుమల, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరము రోజులు పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఐటి మరియు విద్యాశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మరియు నారా లోకేష్‌కి తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కావాలని కోరుకుంటూ తిరుమల తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు కార్యకర్తలు తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అఖిలాండం వద్ద 501 కొబ్బరికాయలు మరియు రెండున్నర కేజీ కర్పూరం స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తిరుమల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శుద్ధల రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి కె శివశన్ముగం కమిటీ సభ్యులు కార్యకర్తలు తెలుగుదేశం మహిళ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి మొక్కులు సమర్పించడం జరిగింది.





# ఓటరు జాబితా సకాలంలో సమర్పించండి : డీఆర్ఓ

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఓటరు జాబితాలో పేరు నమోదు, తొలగింపు, సవరణ, ఇతర క్లెయిములకు సకాలంలో స్పందించి పరిష్కరించడం జరుగుతున్నదని జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయం లోని డిఆర్ఓ ఛాంబర్ నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణ పై డిఆర్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు డిఎం అండ్ హెచ్ ఓ, డిఆర్‌డిఏ పిడిల సమన్వయం తో ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా మరణించిన వారి జాబితాను సిద్ధం చేయడం జరిగిందని, మరణించిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించడానికి చర్యలు చపట్టామని తెలిపారు. ఈ ప్రక్రియను అన్ని నియోజకవర్గాలలో చేపట్టడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా బిఎల్ఓ లు ఓటరు జాబితాలో పేర్లు, నమోదు, తొలగింపు, సవరణ, ఇతర క్లైమ్ ల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజకీయ పార్టీ లకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వారీగా బూతు లెవెల్ ఏజెంట్ ల నియాకం కొరకు బిఎల్ ఏ- 2 ఫారం ను పూరించి సమర్పించాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ కొరకు 15,497 దరఖాస్తులు అందగా 1,595 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశానికి టిడిపి ప్రతినిధి సురేంద్ర కుమార్, వై ఎస్ ఆర్ సి పి ప్రతినిధి ఉదయ్ కుమార్ రెడ్డి, సిపిఐ ప్రతినిధి వడ్డ గంగరాజు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి పరదేశి, ఎలెక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ వాసుదేవన్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆధ్వర్యంలో టిడిపి సంబరాలు

**తిరుపతి పొలిటికల్, మేజర్ న్యూస్:** చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో తిరుపతి కూడలి టౌన్నబ్ నందు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం రోజులు గడిచిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ ఈరోజున తల్లికి వందనం కింద ఎతి పిల్లవాడి కు 15000 చొప్పున జమచేయనున్నారు. పిల్లలు ఆయనకు పూలమాలలు వేసి ఈ రోజున సంవత్సరం సంవత్సరం గడిచిన సందర్భంగా ఈ కార్యక్రమం ఘనంగా చేసుకోవడం ప్రజలందరికి కూడా చాలా సంతోషం ఈ రోజున కూటమి ప్రభుత్వం ఏర్పడి




సంవత్సరం గా సుపరిపాలన అందించే దిశగా కూటమి నాయకుడు అయినటువంటి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అదే విధంగా ఉప ముఖ్యమంత్రి అయినటువంటి పవన్ కళ్యాణ్ అదేవిధంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి మూడు పార్టీలు కలిసి మన రాష్ట్ర పరిపాలన దిశగా మన వాళ్ళంతా మరి పరిపాలిస్తున్నారు. ఇందులో భాగంగా మన అందరికీ తెలుసు మరి సంక్షేమమే ప్రజారాజ్యం ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం ఇదే విధంగా మరి కూటమి లో భాగంగా మరి ఇలాంటి రద్దు చేయడం పెన్షన్ 4000 ఇవ్వండి ఈరోజు నుంచి తల్లికి వందనం 15000 రూపాయలు చదివించడానికి ఇవన్నీ కూడా మరి మూడు గ్యాస్ సిలెండర్లు రైతన్నకు రేపు 15వ తారీకు నుంచి 20వేల ఇవ్వడం అదేవిధంగా మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం కూడా తీసుకొచ్చి రోజున ఇండస్ట్రీస్ కానివ్వండి అమరావతి నిర్మాణంపునర్ నిర్మాణ శంకుస్థాపన నిర్మించడం కానివ్వండి ఎన్నో కంపెనీలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కూడా ఏవైతే మేనిఫెస్టో లో పెట్టాము ఇప్పటికే ఒక సంవత్సర కాలంలోనే దాదాపు 80 శాతం పూర్తి చేయడం జరిగింది. తిరుపతి నియోజకవర్గ పరిధి లో ఉన్న కార్యకర్తలు, నాయకులు, పార్లమెంట్ నాయకులు,రాష్ట్ర నాయకులు, అనుబంధం సంఘాల నాయకులు, మరియు మహిళా కమిటీల సభ్యులు, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, డివిజన్ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అభిమానులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తల్లిని కాపాడుకోవడం కోసం తండ్రిని నరికి చంపిన కన్న కొడుకు

**చిత్తూరుక్రైమ్ మేజర్‌న్యూస్:** తాగుడుకు బానిసై తాగిన మైకంలో అనుదినం కన్న తల్లిని కొడుతూ తీవ్ర హింసలకుగురిచేస్తూ చివరకు ఎక్కడ తన తల్లిని చంపుతాడో అన్న భయంతో కన్న కొడుకే కత్తితో అతి కిరాతకంగా నరికి చంపి పరారు అయిన సంఘటన గురువారం జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్‌లో చోటుచేసుకుంది. నాకు సంబంధించిన వివరాలు సిఐ మహేశ్వర్ కథల మేరకు ఇలా ఉన్నాయి. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లెనిన్ నగర్ లో కన్న కొడుకు కన్న తండ్రిని విచక్షణ రహితంగా నరికి చంపినట్లు ఫిర్యాదు రావడంతో తాను తన సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకోవడం జరిగిందన్నారు. సంఘటన స్థలంలో తీవ్ర రక్త గాయాలతో పడి ఉన్న వ్యక్తి నీ పరిశీలించగా అతను అప్పటికే మృతి చెందాడు. సంఘటనపై స్థానికులను విచారించగా వెంకటరెడ్డి సన్నాఫ్ జంగారెడ్డి అనే అతను లారీ డ్రైవర్‌గా పని చేస్తుంటాడని, అతని భార్య సరస్వతి తెలపడం జరిగిందన్నారు. అయితే వెంకటరెడ్డి తాగుడు అలవాటు పడి రాత్రుల్లో తాగి వచ్చిన ప్రతిసారి భార్యతో గొడవపడడం, భార్య సరస్వతిని తీవ్ర హింసలకు గురి చేసేవాడని తెలిపారన్నారు. వీరికి ఇద్దరు మగ పిల్లలు పెద్ద కొడుకు మోహన్ రెడ్డి, రెండో కొడుకు సోమశేఖర్ రెడ్డి. కొడుకులు ఇంట్లో ఉన్నప్పుడు తండ్రి తాగి వచ్చిన ఎలాంటి గొడవ పడేవాడు కాదని స్థానికులు తెలిపినట్లు సిఐ తెలిపారు. అయితే వెంకట్ రెడ్డి పిల్లలు లేని సమయంలో గొడవ చేస్తుంటాడని తెలిపారు. రోజులాగే వెంకట్ రెడ్డి గురువారం తాగిన మైకంలో మధ్యాహ్నం భార్యాభర్త గొడవ పడుతూ కోపంతో కొడవలితో దాడి చసేందుకు



యత్నించగా ఇంట్లో ఉన్న చిన్న కొడుకు సోమశేఖర్ రెడ్డి తన అమ్మను చంపుతాడని భావించి ముందుగా తానే తన తండ్రి తన తల్లిని నరకడానికి పెట్టుకున్న కత్తి తీసుకొని అదే కత్తితో తండ్రి మెడ పైన విచక్షణ రహతంగా నరకడంతో చనిపోవడంతో చిన్న కొడుకు అక్కడి పారిపోయాడు. అతని కోసం పోలీసులు గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి పూర్తి వివరాలను సేకరించవలసి ఉందని సీఐ తెలిపారు.

## మా బడి మా ఊరిలోనే ఉండాలి



**కుప్పం, మేజర్‌న్యూస్:** మా ఊరిలోనే పాఠశాల ఉండాలి.. పాఠశాలను మరో ఊరి బడిలో విలీనం చేస్తామంటే ఊరుకోం.. విద్యాశాఖ అధికారులు మా ఊరిలోనే పాఠశాలను కొనసాగించాలని బలమందకొట్టం గ్రామస్తులు విద్యార్థులతో కలిసి గురువారం నిరసన తెలిపారు. కుప్పం మండల పరిధిలోని దాసేగౌనూర్ పంచాయతీ,బలమందకొట్టం గ్రామంలో గత 65 సంవత్సరాలుగా 5వ తరగతి వరకు పాఠశాల కొనసాగుతుండగా ప్రస్తుత విద్యాసంవత్సరం నుండి 3,4,5 వ తరగతులను పక్క గ్రామానికి తరలిస్తున్నందున పాఠశాలను 5వ తరగతి వరకు యదావిధిగా కొనసాగించాలని బలమందకొట్టం గ్రామస్తులు పాఠశాలకు తాళం వేసి నిరసన తెలిపారు.పాఠశాలను యదావిధిగా తమ గ్రామంలోనే కొనసాగించాలని గ్రామస్థులు కోరారు.

## ఏర్పేడులో అక్షర భ్యాసం



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు అంగన్‌వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రేణిగుంట ఐసిడిఎస్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ 3 నుండి 6 సంవత్సరాలు పిల్లలను అంగన్వాడీ కేంద్రంనకు తల్లులు పంపాలని ఆ సమయంలో పిల్లలకు మెదుడు అభివృద్ధి 80 శాతం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఏర్పేడు మండల ఎంఈఓ దయాకర్ రెడ్డి, స్కూల్ టీచర్లు శోభారాణి, కె.సంధ్య, ఐ. అన్నపూర్ణ, ఆర్.శారద, వైష్ణవి, పిల్లలు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## సుపరిపాలనపై టిడిపి సంబరాలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రమైన వెదురుకుప్పంలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. స్వర్గీయ టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడాది సుపరిపాలనను ప్రజలకు వివరిస్తూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున బాణాసంచాలు కలిసి ఏడాది సుపరిపాలన విజయవంతం పై నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకనాథరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్, బిజెపి కౌన్సిల్ మెంబర్ బి హనుమంతు రెడ్డి, మండల జన సేన పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం, నాయకులు నరసింహ యాదవ్, బాబు నాయుడు, వరప్రసాద్, కుమార్, గిరి రెడ్డి, మురళి, చంగల్వన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సతీష్ నాయుడు, వెంకటరమణారెడ్డి, భాస్కర్ నాయుడు, మధు, రవి, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డిఏ ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు. కార్యకర్తలు కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం వద్ద 101 టెంకాయలు కొట్టి ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు మరింత మంచి చేస్తుందని ఈ ప్రభుత్వానికి దేవుని ఆశీస్సులు మరింతగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ. బొజ్జల రిషిత రెడ్డి. తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్. కంటా రమేష్. ఎం సుబ్బయ్య, షాకీర్ అలీ. కాసరం రమేష్. పాపిరెడ్డి. ఏపేడు మండలం అధ్యక్షులు పి నాగరాజు నాయుడు. ఖాదర్. గోపి. శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు కృష్ణ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి : డా.అంకయ్య



**ఓజిలి, మేజర్‌న్యూస్:** విద్యార్థినులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యం కోసం ముందుకు సాగాలని ప్రస్తుత సమాజంలో విద్యార్థులదే ప్రధాన పాత్ర అని కాబట్టి విద్యార్థులు అందరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కూటమి ప్రభుత్వమే విద్యకు పెద్ద పీట వేస్తోందని కూటమి ప్రభుత్వంతో విద్యారంగ అభివృద్ధి సాధ్యపడుతోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ దార అంకయ్య తెలిపారు. గురువారం మండల పరిధిలోని కురుగొండ గ్రామంలో ఉన్న పాఠశాలల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య, కూటమి నాయకుల ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్' పేరిట 150 కిట్లను ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. అంకయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఏ లక్ష్యం పెట్టుకుని చదువుతున్నారో ఆ లక్ష్యం కోసం నిత్యం చదువుకోవాలన్నారు. ఇప్పటి నుంచి అనుకున్న లక్ష్యం కోసం ముందుకు సాగితే అది సాధించడం కష్టం ఏమీ కాదన్నారు. చదువుతో పాటు నైపుణ్యాలు నేర్చుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగ స్వామి, రౌడీ షీటర్ నుండి మా పొలాన్ని మాకు ఇప్పించి ప్రాణ రక్షణ కల్పించండి

**- బాధిత రైతులు ఆవేదన**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** దొంగ స్వామి, రౌడీ షీటర్ అలియాస్ కొండ సురేంద్రబాబు నుండి మా పొలాన్ని మాకు ఇప్పించి అతని నుండి అతడి అనుచరాల నుండి మాకు ప్రాణ రక్షణ కల్పించాలని ఐదు కుటుంబాల చెందిన బాధితులు కుటుంబ సభ్యులు వై గంగిరెడ్డి వై నాగిరెడ్డి వై రమేష్ రెడ్డి వై మహేష్ రెడ్డి వై ప్రమీల లు కన్నీరు మున్నీరయ్యారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వై.గంగిరెడ్డి కుమారుడు వై.నాగిరెడ్డి మాట్లాడారు. తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు సమాజం వీధిలో మా ఐదు కుటుంబాలు ఉన్నాయి. మా తాత ముత్తాతల నుండి రిజిస్టర్ కాబడి పైమాసి నెంబర్ 464 లో 16 ఎకరాల పొలం ఉంది. ఆ పొలంలో మేము వరి , శేనగా ఇతర పంటలు వేసుకుంటూ మా ఐదు కుటుంబాలు కలిసిమెలిసి జీవనం చేసుకుంటా ఉన్నాము. ఇంతలో దొంగ స్వామి రౌడీ షీటర్ అయిన కె సురేంద్రబాబు అనే వ్యక్తి వచ్చి కొంత భూమిని తనకు కౌలుకు ఇస్తే బాగుంటుందని అన్నాడు. సరే అని అందరూ కలిసి ఒప్పుకున్నాము. ఆ భూమిలో అతను పైరు పంటలు చేయక ఒక చిన్న గుడిసె వేసుకొని ఆ గుడిసెలో వరాహి అమ్మవారి విగ్రహాన్ని పెట్టాడు.ఇదేమని మేము ఐదు కుటుంబాలకు సంబంధించిన వ్యక్తులు అడిగితే మిమ్మల్ని చంపివేస్తాము ఇకనుండి వెళ్ళిపోండి అని తన అనుచరులను ఉపయోగించుకొని దొంగ డాక్యుమెంట్లు సృష్టించి ఆ భూమి తనదే నంటూ అమ్మకానికి పెట్టాడు. ఈ విషయం తెలుసుకొని తిరుచానూరు పోలీసులకు మేమందరము కలిసి ఫిర్యాదు చేసాము. పోలీసులు అతన్ని పిలిపించి మందలించారు. దీంతో ఇంకా రెచ్చిపోయి మీ అంతు చూస్తామంటూ మమ్మల్ని బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. అంతేకాకుండా దొంగ స్వాములను అక్కడికి తీసుకుని వచ్చి మా భూమిని ఆసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుస్తున్నాడు. ఓ దినపత్రికలో మా మీద అసత్య ప్రచారాలు చేయించడం దారుణం అన్నారు.మా ఐదు కుటుంబాలు ఆ భూమి పైనే ఆధారపడి బ్రతుకుతున్నాము. కావున మా మీద దయ ఉంచి దొంగ స్వామి రౌడీ షీట్ అయిన సురేంద్ర బాబు నుండి మా ఐదు కుటుంబాలకు ప్రాణ రక్షణ కల్పించడంతోపాటు మా భూమిని మాకు ఇప్పించాలని కోరారు. లేనిపక్షంలో మా భూములలోనే మేమందరము కలిసి ఆత్మహత్యలు చేసుకునే దయనీయ పరిస్థితి ఏర్పడిందన్నారు. అంతేకాకుండా ఇతను ఒక సాధారణ వ్యక్తి. బాబా వేషం వేసుకొని ప్రజలను మహిళలను యువతను మోసం చేస్తూ కొంత మంది మహిళలను లోపరుచుకొని వారాహి మాత దేవత పేరుతో తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులను, యాత్రికులను స్థానిక ప్రజలను ఆన్లైన్లో ఆఫ్లైన్లో లక్షలాది రూపాయలు పూజల పేరుతో తీసుకుంటూ నానా రకాలుగా మోసాలు చేస్తున్నాడు. దీనిపై జిల్లా కలెక్టర్ ఎస్పీ సంబంధిత రెవెన్యూ పోలీస్ అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని ఐదు కుటుంబాల చెందిన బాధితులు కోరారు. ఈ సమావేశంలో ఐదు కుటుంబాల చెందిన బాధితులు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.



## ఏపీ ప్రజల ఆకాంక్షలను నెర వేర్చడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి: మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజ లు ఆకాంక్ష మేరకు పని చేస్తూ రాష్ట్రా న్ని ఆర్థికంగా బలోపేతం చేస్తూ అభి వృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి ఎనలేనిదని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సి వి నాయుడు అన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని రాత్రిం బవళ్లు కష్టపడి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబును అభినందించాల్సిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆయన అనుచరులు అర్థరహిత విమర్శలతో ప్రజలు మరింత ఛీకొట్టించుకునే విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని జగన్ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఎస్సి వి నాయుడు కోరారు. అమరావతి మహిళలను అవమాన పరిస్తే రాష్ట్రంలో మహిళలందరినీ అవమానపరిచినట్లేనని అనేది వైసిపి నాయకులు గుర్తించు కోవాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా శ్రీకాళహస్తిలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీ వీ నాయుడు ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సత్రవాడ ప్రవీణ్ కుమార్, కొనతనేరి సర్పంచ్ బాలాజీ నాయుడు. ప్రకాష్ నాయుడు, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, ఈర్ల కిషోర్, భాస్కర్ నాయుడు, మాజీ ఎంపీపీ సుబ్రమణ్యం, హరి నాయుడు, ఢిల్లీ ప్రతాప్. సుదర్శన్ నాయుడు. గోగినేని సురేష్ నాయుడు, చందు పాల్గొన్నారు.

## కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పుస్తకాలు పంపిణీ

**రామచంద్రపురం మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్ధి మిత్ర కిట్స్ పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంను కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు, ప్రధానోపాధ్యాయుడు సభాపతి, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు ,శోభారాణి, చంద్రశేఖర్ నాయక్, కామేశ్వరి,జయశ్రీ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కూటమి నేతల సంభరాలు



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నేతలు గురువారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని వారు కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అవినీతి, అరాచక పాలనను అంతమొందించి ఆంధ్ర రాష్ట్రం కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధిలోనూ రాష్ట్రం ముందుకెళుతున్నదన్నారు. ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని కొనియాడుతూ నినాదాలు చేశారు. ఈ సంబరాలలో సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం గౌడ్, పలమనేరు టౌన్, రూరల్, గంగవరం, పెద్ద పంజాణి మండలాల పార్టీ అధ్యక్షులు ఆర్ బి సి. కుట్టీ, నాగరాజు రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ఆనంద్ లతో పాటు నాయకులు గిరి, నాగరాజు,ఖాజా, ప్రతాప్, అమరనాథ రెడ్డి, రూపేష్, కిరణ్, సుధాకర్లతో పాటు జనసేన నాయకులు దిలీప్, హరీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రావిళ్ల కృష్ణమ నాయుడుకి పులివర్తి వినిల్ నివాళులు



**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:** మండలంలోని కమ్మకండి గ్రామానికి చెందిన ఏపీఎస్‌ఆర్టీసీ విశ్రాంత డ్రైవర్, మండల తెలుగు యువత అధ్యక్షులు చేకూరి వెంకటేశ్వర ప్రసాద్ మామ రావిళ్ల కృష్ణమ నాయుడు ( ఆర్కే నాయుడు ) గురువారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు టిడిపి యువ నాయకుడు పులివర్తి వినిల్ ఆర్కే నాయుడు పార్థవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అలాగే కమ్మ కండ్రిగ గ్రామంలో ఇటీవల మరణించిన కొడవకంటి సుబ్బమ్మ కర్మ క్రియలకు హాజరై ఆమె చిత్రపటానికి పుష్పాంజలు ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, చేకూరి జనార్దన్ చౌదరి, మధుసూదన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, కే గిరిధర్ రెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, లెక్కల. సురేంద్ర నాయుడు, సి రవికుమార్, ధనుంజయ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జగదీష్ చౌదరి, సుబ్రహ్మణ్యం నాయుడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుంగనూరు పురపాలక కార్యాలయంలో అవినీతి రాజ్యం

(మొదటిపేజీ తరువాయి)

ఓ ఉన్నత అధికారి రూట్ అయితే సపరేట్‌గా మారింది. తన పరిధిలో జరిగే ప్రతి పనికి తాను అడిగింది ఇస్తే గాని కనీసం ఆ ఫైలు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. సర్వ అధికారాలు కలిగిన ఆ ఉన్నత అధికారి పురపాలక సంఘ పరిధిలో సెక్షన్ల వారిగా అవినీతికి పాల్పడే సిబ్బంది నుండి వసూలు చేసిన అన్ని తన వద్దకు రావాలని హూకూః జారీ చేశాడని తెలుస్తోంది. దీంతో ఆ సంఘ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ఆయన తీరుకు ఎదురు చెప్పలేక అందిన సొమ్మును అతనికి ఇచ్చి ఆ స్వామి వారు ఇచ్చే నగరాలను మహా ప్రసాదంగా తీసుకుంటున్నారని కూడా గుసగుసలు. అధికారికి వచ్చినప్పటినుండి పుంగనూరు పురపాలక సంఘ కార్యాలయం పరిధిలో అవినీతి రాజ్యమేలుతున్న దాని గురించి పట్టించుకున్న ఉన్నత అధికారి గాని ప్రజాప్రతినిధులు గాని లేకపోవడంతో ఆయన ఆడిందే ఆట పాడిందే పాటగా మారిపోయిందని ఆ కార్యాలయానికి వివిధ రకాల పనుల కోసం వచ్చే ప్రజలు ఆరోపిస్తున్నారు. పుంగనూరులో ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారంతో నిండిపోయి ఉంది వాటన్నిటిని పర్యవేక్షించి సంబంధిత




సిబ్బంది ద్వారా చర్యలు తీసుకోవాల్సిన అధికారి ఇలా ఉండడంతో ఇకపుంగనూరు రూపు రేఖలు మసకబారింది. 31 వార్డులు కలిగిన పుంగనూరు పురపాలక సంఘం అందుకు సంబంధించిన సిబ్బంది కూడా కొరత ఉండడంతో ఏ పనులు జరగాలన్న మందకోడిగానే జరుగుతోందని చెబుతున్నారు. నిబంధన మేరకైతే వార్డుకు ఓ సచివాలయం చొప్పున 31 సచివాలయాలు ఉండవలసి ఉంటుంది అయితే సిబ్బంది కొరతతో రెండు వార్డులకు కలిపి ఒక సచివాలయ పద్ధతిలో ప్రస్తుతం పుంగనూరు పురపాలక సంఘం పనిచేస్తుంది. అయితే ప్రతి సచివాలయానికి ఓ వార్డు అడ్మిన్ ఉండవలసి ఉండగా ప్రస్తుతం 9 మంది మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. అందులో కూడా ఇద్దరు డిప్యూటేషన్లపై ఉండటంతో ఉన్న సిబ్బందితో అధికారి ఆడుతున్న ఆటలు అంతా ఇంతాకాదని ఊరు కోడైకుస్తోంది. సానిటేషన్కు సంబంధించిన పరికరాలు కొనుగోలుగాని ఇతర ఏ వస్తువులు గాని తనకు నచ్చిన వారికి టెండర్లు ఇచ్చి వారి ద్వారా మామూళ్లు అందుకుంటున్నాడని కూడా తెలియ వచ్చింది. వీటితోపాటు పన్నుల వసుల్లో కూడా ఆ అధికారి తన చేతివాటాన్ని చూపుతున్నాడని తెలుస్తోంది. ఒక పనులకు వాడవలసిన నిధులను ఈ కార్యాలయంలో మరొక పనులకు మళ్లిస్తూ ఉన్నారని కూడా తెలియవచ్చింది. అంతేకాకుండా పుంగనూరు పట్టణ పరిధిలో విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా నూతన భవనాలు నిర్మిస్తున్నారు. వాటికి సంబంధించి పురపాలక టౌన్ ప్లానింగ్ విభాగంలో ఆస్తుల విలువలను బట్టి 14 శాతం చెల్లించవలసి ఉంటుంది. అయితే ఇక్కడ అలాంటివి జరిగిన ఏదో కట్టామా అధికారులు అడిగింది ఇచ్చామా అనే రీతిలో పురపాలక సంఘ ఆదాయానికి గండి కొడుతూ సామ్రాజ్యాన్ని ఇక్కడ కొనసాగిస్తున్నారని కూడా సంఘ కార్యాలయంలోనే కాకుండా బాహ్యంలో కూడా ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే అధికారి ఇంటి చుట్టూ బౌసర్లు ఉండే విధంగా పురపాలక సంఘంలో పనిచేసే శానిటేషన్ సిబ్బందిని రక్షకులుగా ఇంటిలో పని మనుషులుగా వాడుకుంటున్నారన్న అభియోగం కూడా ఉంది. అలాగే ప్రస్తుతం పురపాలక సంఘానికి ప్రస్తుత అధికార పక్షం లేకపోవడంతో గత ప్రభుత్వానికి చెందినవారు ప్రతినిధులుగా ఉండడంతో వారిని కూడా ఈ అధికారి ఏ మాత్రం పట్టించుకోకుండా అధికార పక్ష నాయకుల పేర్లు చెప్పి వారి ద్వారా పురపాలక సంఘానికి చెందిన పనులకు సంబంధించి బిల్లులపై కౌన్సిల్ సమావేశంలో బలవంతంగా సంతకాలు చేస్తున్నారు అని కూడా విమర్శలు వినిపిస్తోంది. ఇవేవీ కూడా అధికార పక్షానికి సంబంధించిన ఇన్చార్జిలకు తెలియకుండా ఇక్కడ పనిచేస్తున్న కొంతమంది అవినీతి సిబ్బంది తమ పనులు చక్కదిద్దుకుంటూ తమ జోబులు నింపుకుంటున్నారని తెలుస్తోంది. ఇక ఆ ఓ అధికారి గురించి చెప్పవలసిన పనేలేదు విధుల్లో చేరిన కొద్ది రోజుల్లోనే ఆయన చిరాస్తి అమాంతంగా పెరిగిపోయింది అన్న పుకార్లు బలంగానే పుంగనూరులో వినిపిస్తోంది. ఉదయం లేచినప్పటి నుండి సాయంత్రం ఇంటికి వెళ్లేంతవరకు ఆయన అడుగులకు మడుగులు ఒత్తే వారి గురించి మాత్రమే ఆ అధికారి ఆలోచిస్తారే తప్ప నిజాయితీగా పనిచేస్తున్న కొంతమంది సిబ్బందిని ఎలాగైనా తన చెప్పుడు చేతుల్లోకి తీసుకురావాలని తపనతో వారిని చిత్రహింసలకు గురి చేస్తున్నాడని కూడా కార్యాలయంలో పనిచేస్తున్న కొంతమంది చెబుతున్నారు అని తెలిసింది. పుంగనూరు పురపాలక సంఘంలో జరుగుతున్న అవినీతి గురించి నేటి దినపత్రిక సూర్య ఇక వరుస కథనాలతో పాఠకుల ముందు తెలియజేయనున్నది.

## నిర్దిష్ట సమయంలో నాణ్యమైన ఆహారం అందించండి

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని అన్నా క్యాంటీన్లలో ఒక నిర్దిష్టమైన సమయంలో నాణ్యమైన ఆహారం ప్రజలకు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నిర్వాహకులను ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని ఎమ్మార్ పల్లి లోని అన్నా క్యాంటీన్, రవీంద్ర నగర్, కేశవాయనగుంట, ఎమ్మార్ పల్లి టిటిడి ప్లాట్స్ వద్ద ప్రజల నుండి వచ్చిన సమస్యలను, జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ అన్నా క్యాంటీన్లలో ఒక నిర్దిష్ట సమయంలో ఆహార పదార్థాలను అందించాలన్నారు. క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రవీంద్ర నగర్, కేశవాయనగుంట, ఎమ్మార్ పల్లి టిటిడి ప్లాట్స్ వద్ద పారిశుద్ధ్య పనులను మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. చెత్తను రోడ్లపైన, కాలువల్లో వేయవద్దని ప్రజలకు సూచించారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాం సుందర్, మున్సిపల్ ఇంజనీర్ తులసి కుమార్, గోమతి, హెల్త్ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీఈ మహేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## సహ చట్టాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలి : ఎంపీ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. గురువారం విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్లో జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఫోరమ్ ఫర్ ఆర్టీఐ టీమ్ చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఎఫ్ ఆర్టీఐ సమాచార హక్కు చట్టంపై రూపొందించిన బేర్ ఆక్ట్‌ను చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఆవిష్కరించారు.



ఎఫ్ ఆర్టీఐ నీతి నిజాయితీగా ప్రజల కోసం స్వచ్ఛందంగా చేస్తున్న కార్యక్రమాలను ప్రత్తిపాటి చంద్రమోహన్ వివరించారు. ఎంపీ దగ్గుమళ్ళ ఎఫ్ఆర్టీఐ సభ్యుల సేవలను ప్రశంసించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవినీతిని అరికట్టేందుకు, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ఆర్టీఐ దోహదపడుతుందన్నారు. ఎంతో మంది త్యాగాల ఫలితంగా సమాచార హక్కు చట్టం ఏర్పడిందన్నారు. దీని అమలు దేశంలోని ఏపిలో ఐదో స్థానంలో ఉందని తెలిపారు. చిత్తూరు ఎంపీనీ కలిసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి పాటిబండ్ల శేఖర్ బాబు, బేతాళం నరసరాజు, మాజీ ఎంపీటీసీ వై.గోపి ఉన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## హనుమంత వాహనంపై శ్రీరామావతారం అలంకరణలో ప్రసన్న వేంకటేశ్వరుడు



(మొదటిపేజీ తరువాయి)

సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3–4 గంటల మధ్య పుణ్యహం, వసంతోత్సవం నిర్వహించారు. రాత్రి 7గంటలకు గజవాహనంపై ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించనున్నారు. వాహన సేవలో టిటిడి డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## పార్కులో వెండిన చెట్టు కొమ్మలను తొలగించండి

**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రశాంతతకు నిలయమైన రాజావారి పార్కులో సేద తీరెందుకు వచ్చే జనం పై చెట్ల నుంచి వెండిన కొమ్మలు రాలుతుండడంతో జనం గాయాల పాలవతున్నారు. కుప్పం పట్టణంలో ఏకైక పార్కు అయిన రాజా వారు పార్కులో మండల పరిధి నుంచి వివిధ పనుల నిమిత్తం వచ్చే జనం ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు పార్కులో సేద తీరుతుంటారు. పిల్లల సైతం పెద్ద ఎత్తున సెలవు దినాల్లో ఇక్కడ వచ్చి ఆడుకుంటున్నారు.కొమ్మలు ఏదైనా పిల్లలపై పడితే పెను ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా జనం, పిల్లలు సేద తీరే సమయంలో పార్కులోని భారీ వృక్షాల నుంచి వెండిన చెట్ల కొమ్మలు తలపై పడితే పెను ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చెట్లలోని ఎండిన కొమ్మలను తొలగించి జనాలను గాయాల బారిన పడకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## శ్రీకాళహస్తిలో జనసేన డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణంలొ ప్రతి గురువారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం 47 వవారం శ్రీకాళహస్తి పట్టణం పెళ్లి మండపం వద్ద అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కావలి శివకుమార్, తోట గణేష్, నితీష్ కుమార్, లక్ష్మి, రాజ్య లక్ష్మి, రిటైర్డ్ యం.ఆర్.ఓ చంద్ర శేఖర్ రావు, రవి కుమార్ రెడ్డి, జ్యోతీ రామ్, దుమ్ము రాయల్, దినేష్, పుష్ప, ఉదయ్, సురేష్, నాని, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ లో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 48 వ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమంను పవన్ కళ్యాణ్ ఆశయాలు కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



పేట బ్రదర్స్ తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు తేజ, పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, హరి, గంధం శ్రీను, లక్ష్మణ్, నవీన్, ప్రదీప్ కుమార్, యాసిన్ భాష, భాను ప్రకాష్, ముని చంద్ర, రాజా, వెంకటేష్, చందు, హరి ప్రసాద్, బాలాజీ, నాగరాజు, ముని కుమార్. భూషణ్, మహిళలు, బత్తెమ్మ, శారద, గాయత్రి, ప్రభావతి, పూజిత, అన్నపూర్ణ, పాల్గొన్నారు.

## పూర్వ వీధుల్లో ఊరేగిన మాతమ్మ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక తూర్పు అరుంధతి వాడలో వలసిన మాతమ్మ తిరునాళ్ళు సందర్భంగా గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పుష్కర్ణి వద్ద వెలిసిన రాజేశ్వరి ఆలయ వద్ద అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించుకొని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు కర్పూర హారతులకి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తిరునాళ్ల కమిటీ సభ్యులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నగర నూతన కమిటి నియామకం

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర నూతన కమిటిని తిరుపతి ప్రెస్ క్లబ్లో గురువారం నగర అధ్యక్షులు గౌడుపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో 25 మందిని ఎన్నుకున్నారు. ఈ మేరకు నగర అధ్యక్షులు చిట్టిబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపేతంలో భాగంగా పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు ఎన్నుకోవడం జరిగిందన్నారు. అంతే కాకుండా నేడు శ్రీ కాళహస్తిలో జరిగే జిల్లా కార్యవర్గ సమావేశానికి షర్మిలారెడ్డి హాజరు కానున్నారని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, మహిళా నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్త నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను నేతలు చిట్టిబాబు, రాంభూప్రెడ్డి, సుధాకర్రెడ్డి, గోపాల్రెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అలీపు సంస్థ, కడ ఆధ్వర్యంలో కుప్పం ప్రాంత మహిళా పారిశ్రామికవేత్తలకు ఇండస్ట్రియల్ ఎస్టేట్ సందర్శన

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో కుప్పంలోని ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే ఉద్దేశంతో అలీఫ్ సంస్థ యొక్క సహకారంతో రెండు విడుదలగా 100 మందికి పారిశ్రామిక వేత్తలుగా తయారు కావడానికి ట్రైనింగ్ నిర్వహించబడినది. ఈ ట్రైనింగ్ నందు అలిప్ సంస్థకు వారి పారిశ్రామిక వాడనందు ఉన్న అనేక పరిశ్రమల సందర్శనార్థం, పరిశ్రమ స్థాపనకు అవసరమైన వివిధ రకాల సబ్సిడీలు బ్యాంకు గ్యారంటీలకు సంబంధించి ఎంపిక చేయబడిన 35 మంది కుప్పం నియోజకవర్గ మహిళలందరికీ కూడా ఈ నెల 13, 14 రెండు రోజులు హైదరాబాదులోని ప్రగతి నగర్ నందుగల అలీఫ్ పారిశ్రామిక వాడ అలీఫ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు శిక్షణ తరగతులు నిర్వహించడానికి ముఖ్యమంత్రి వారి సహకారంతో ఏర్పాటు చేయడమైనది దీనిని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్




చైర్మన్ మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు, నాలుగు మండలాల అధ్యక్షులు శుభాభినందనలు తెలియడం జరిగింది. కడపిడి వికాస్ మరమ్మత్ ఈ 35 మందికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ , నాలుగు మండలాల మహిళలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో వైఎస్ షర్మిల రెడ్డి సభ జయప్రదం చేయండి

**- తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లాలు పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం శ్రీకాళహస్తి నియోజకవర్గం



నందు జూన్ 13 వతేదీ శుక్రవారం ఆర్ జి ఆర్ కల్యాణ మండపంలో జరుగు జిల్లా స్థాయి సమావేశంనకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి విచ్చేస్తున్నారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీనీ సంస్థాగతంగా అభివృద్ధి చేయుటకై. పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయడం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు. విచ్చేసి కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు దొడ్డ రెడ్డి రాంభూపాల్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి ఈద సుధాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గురుమూర్తి,శబరి రాజన్ రెడ్డి,దేవదానం,జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, యువత అధ్యక్షులు నవీన్, ఆంటోనీ, అరుణ్, మహేష్, చందు, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో దేవాంగ సంఘం నేతలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు దేవాంగ కుల బాంధవులు డాక్టర్ సత్రం మల్లేశ్వర రావు విచ్చేశారు. వారితో పాటు బండ్ల బాపయ్య విద్యా సంస్థలు మాజీ ప్రిన్సిపాల్, శ్రీశైల ఉమా రామలింగేశ్వర స్వామి దేవాంగ సత్రం డైరెక్టర్, నీలకంఠాపురం అనాథ వృద్ధాశ్రమాలయం గౌరవాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ దేవాంగ సంక్షేమ సంఘం మాజీ కోశాధికారి డాక్టర్ సత్రం మల్లేశ్వర రావు గురువారం కుటుంబ సభ్యులతో విచ్చేయడం జరిగింది. వారికి ఆంధ్రప్రదేశ్ దేవాంగ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు పులి రామచంద్ర శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం వేద పండితులుచే ఆశీర్వచనాలు ఇప్పించి స్వామివారి శేష వస్త్రముతో వారిని సత్కరించడం జరిగింది.

## కూటమి నేతల సంబరాలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం గాండ్ల మిట్ట కూడలి వద్ద ఎన్డీఏ కోటమ నాయకులు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం భాగంగా కేకు కట్ చేసి సంబరాలు జరుపుకు న్నారు.. తెలుగుదేశం మండల



పార్టీ అధ్యక్షుడు చంగల్రాయా యాదవ్ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి తమ ఎన్డీఏ కూటమి ఏర్పడి ఒక సంవత్సరం రోజులు సజావుగా సుపరిపాలన జరిగిన ఆనందంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శి జనార్దన్ రాజు, మాజీ పార్టీ అధ్యక్షులు వాసుదేవ రెడ్డి, , ఎమ్మెల్యే థామస్ అన్న రాజా, హేమంత్ రెడ్డి , రమేష్, రవి యాదవ్, అన్నా రెడ్డి రమేష్ రెడ్డి, సుబ్బా రెడ్డి, కుమార్, చిరంజీవి, రాష్ట్ర నాయకులు యువరాజ్, రాజశేఖర్, కుమార్ రాజు, ప్రసాద్ యాదవ్, జనసేన మండలాధ్యక్షుడు శోభన్ బాబు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఏర్పేడులో తెలుగుదేశం పార్టీ సంబరాలు

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు బస్టాండ్ కూడలి లో తెలుగుదేశం ప్రభుత్వం సంవత్సరం పూర్తయిన సందర్భంగా టిడిపి మండల అధ్యక్షు



లు పేరం నాగరాజు నాయుడు. రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిడిపిఓని సన్మానించిన అంగన్వాడీ కార్యకర్తలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న అంగన్వాడీ కార్యాలయంలో సిడిపిఓగా పని చేస్తున్న శోభారాణి బాధ్యతలు చేపట్టడంతో అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు సన్మానించారు. గతంలో పనిచేస్తున్న సిడిపిఓ పద్మ సునంద గంగాధర్ నెల్లూరు బదిలీ కావడంతో శోభారాణి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కార్యాలయ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి చిత్రపటాన్ని సన్నిధి వీధుల్లో ఊరేగించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, గౌతమ్ రాజు కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత అధ్యక్షుడుకి ఘన సన్మానం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఏర్పేడు మండలం యువత అధ్యక్షులుగా ఎన్నికైన వికృతమాల మాజీ సర్పంచ్ హేమాక్షి రాయల్ ను బుధవారం ఘనంగా సన్మానించారు.. యువత అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కందాడు, సదాశివపురం గ్రామం యువత సత్కరించడం జరిగింది.. ఈ సందర్భంగా హేమాక్షి రాయల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో యువత అన్ని రంగాల్లో రాణించే విధంగా కృషి చేస్తానని చెప్పారు.. యువత అభివృద్ధికి, స్థానిక శాసన సభ్యుల సహకారంతో చొరవ తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువత ప్రకాష్ జయ శేఖర్ రాము జయ తదితరులు పాల్గొన్నారు.

